# చోక్కాలకంటే హీనంగా పార్టీలు మార్చిన వారికే టిక్కెట్లు

బిజెపికి వెళ్లడంతో కమలం పట్టుకున్నారు. వేసుకున్న చొక్కా అయినా ఒక రోజంతా వంటి మీద వుంటుంది కాని - పార్టీ మారడానికి మాత్రం అరపూట వ్యవధి కూడా అవసరం పడడం లేదు.

ఇక్కడ పోటీలో స్వతంత్ర అభ్యర్థిదే కీలక పాత్ర; ఆయన చీల్చే ఓట్లపైనే ఫలితం ఆధారపడి వుంటుంది. ఈ వార్డులో 3430 మంది ఓటర్లున్నారు.

## బసవయ్యకు లిట్‌మస్ టెస్ట్

మునిసిపల్ కౌన్సిల్‌లోనే కాక, సిపిఎం పార్టీలోనూ ముఖ్యమైన వ్యక్తి - ఉన్నం బసవయ్య. ప్రజానాట్యమండలి కళాకారుడిగా ఆయన సుప్రసిద్ధుడు; ఆ తర్వాత గ్రైల కంపెనీ స్వాహాలోనూ ఖ్యాతిపొందారు. ఆ స్వాహాపై జనంలో అలజడి రేగినప్పుడు ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది సిపిఎం; ఇప్పుడు దాన్ని మర్చిపోగానే కౌన్సిలర్ టిక్కెట్ ఇచ్చి సత్కరించింది. బసవయ్యకు టిక్కెట్ ఇవ్వడాన్ని నిరసించిన ఉషారాణిని పార్టీ నుంచి గెంటేశారంటేనే బసవయ్యకు పార్టీలో వుండే పట్టు అర్థం చేసుకోవచ్చు.

పార్టీ తన ప్రతిష్టను త్యాగం చేసి మరీ టిక్కెట్ ఇచ్చింది కాబట్టి ఎట్లయినా గెల్చి పరువు నిల్పడం బసవయ్య కర్తవ్యం. ఆయన సమర్థతకిదొక లిట్‌మస్ టెస్ట్ అనుకోవచ్చు సాధారణ పరిస్థితులలో అయితే ఈ వార్డులో ఆయనకు పోటీయే వుండేది కాదు. కాని ఇప్పుడు తెలుగుదేశం అభ్యర్థి నాగారెడ్డి శ్రీనివాసులురెడ్డి చెమటలు పట్టిస్తున్నాడు. శివయ్య కూడా స్థానికుడు కావడం, బసవయ్యతో సమంగా డబ్బు వెద జల్లడంతో పోటీ తీవ్రంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి ఎ.శేషారెడ్డి నామమాత్రావశిష్టుడై పోయాడు.

టౌన్‌లోని కీలక పోటీలలో ఇదీ ఒకటి, కాబోతూంది; రామలింగాపురం నుంచి బాలాజీనగర్ వరకు విస్తరించివున్న ఈ వార్డులో ఓటర్లు - 6,620 మంది.

వెయ్యిరెట్లు నయమని లక్ష్మయ్యకు ఏకాభిప్రాయంతో పనిచేస్తున్నారు. బిజెపి అభ్యర్థి మరీ నూనూగు మీసాల నూత్నప్రాయుడు; వార్డు హద్దులు తెలియవు, వార్డులో మనిషి తెలియదు. లక్ష్మయ్య గత ఐదేళ్లలో ఇక్కడ 32 సిమెంట్ రోడ్లు వేయించారు. వార్డులోని ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి పిలవగలడు. స్వతంత్ర అభ్యర్థిగా చెకింగ్ శేషారెడ్డి రంగంలో వున్నాడు కాని, ఆయనది చెప్పుకోదగ్గ పోటీ కాదు. ఇక్కడ ఓటర్ల సంఖ్య - 5220.

## వార్డువారీ రాజకీయ ముచ్చట్లు

(4వ పేజీ కొరవ)

### ఊటుకూరు వారి గుత్తసొత్తు

హరనాథపురం నుంచి ఆకుతోట హరిజనవాడ వరకు గల 16వార్డు ఒకరకంగా ఊటుకూరు కుటుంబం గుత్తసొత్తు. అది బిట్-2 గ్రామ పంచాయతీగా వున్నంత కాలం ఊటుకూరు ఎర్రయ్య సర్పంచ్; మునిసిపాలిటీలో కలిసిన తర్వాత వారి కుటుంబ సభ్యుడు బాబు కౌన్సిలర్; గత పదేళ్ల నుంచి ఊటుకూరు లక్ష్మయ్య గెలుస్తున్నాడు. ఈసారి ఇది జనరల్ అయ్యింది; జనరల్ స్థానంలో ఎస్సీ రిజర్వుడు అభ్యర్థి ఏమిటని స్థానికులు మొదట సణిగారు. కాని ఇప్పుడు పోటీలో వున్న బిజెపి అభ్యర్థి డిపి.రెడ్డి కంటే

### కెవిఆర్ కుటుంబసల్లాపం కాంగ్రెస్‌లో కల్లోలం

పాతికేళ్ల క్రితం నెల్లూరు మునిసిపల్ రాజకీయంలో ఆనం వారెంతో - కెవిఆర్ కుటుంబీకులూ అంతే! అప్పుడు సమ ఉజ్జీలుగా వుండి ఆ కుటుంబం ఇప్పుడు చిక్కి శల్యావశిష్టమై పోయింది. 1981లో ఛైర్మన్ వారి మనిషి; అరడజను మంది కుటుంబ సభ్యులు కౌన్సిలర్లు. ఇప్పుడు కలవకూరు విజయశేఖరరెడ్డి ఒక్కడూ అతి కష్టం మీద కాంగ్రెస్ టిక్కెట్ తెచ్చుకున్నాడు. సిటింగ్ కౌన్సిలర్ పెండి సురేష్ కూడా 17వార్డుకు టిక్కెట్ అడిగాడు. ఇద్దరూ తనకు ఆప్తులు కావడంతో ఎవరికి టిక్కెట్ ఇచ్చేది నామినేషన్ల విత్‌డ్రాయిల్స్ ముగిసే క్షణం వరకు బయటపెట్టకుండా దాగుడు మూత లాట ఆడాడు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ఈ అవమానం సహించలేక కెవిఆర్ కుటుంబ సభ్యులంతా అగ్గిమీద గుగ్గిలం వలె మండిపడ్డారు; తెలుగుదేశానికి వలసపోతామని బెదిరించారు. టిక్కెట్ చేతిలోపడగానే వారి ఆవేశం పాలపొంగు వలె చల్లారింది.



గూడూరు మునిసిపాలిటీకి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న కోడూరు కల్పలత, ఆమె భర్త మీరారెడ్డి ప్రచార దృశ్యం.

కానీ అప్పటి వరకు లోలోపల కుతకుత ఉడుకుతుండిన పెండి సురేష్ దుఃఖంతో బ్రద్దలైనాడు. తనను వివేకానందరెడ్డి మోసం చేశాడన్న బాధతో మునిసిపల్ ఆఫీసులో పొర్లి పొర్లి ఏడ్చాడు. ఏడ్పు సరిపెట్టుకొని వుంటే పరిస్థితి వేరుగా వుండేది; తిరుగుబాటు అభ్యర్థిగా రంగంలో నిలబడి పోవడంతో ఫత్తేఖాన్‌పేట ప్రాంతం వార్డులన్నిటా కాంగ్రెస్‌లో కల్లోలం రేగింది. ఆర్‌టిసి బస్టాండు వెనుక, రెక్కేమిట్ట, సంధూర నర్సింగ్‌హోం రోడ్డు, సిపిఎం కాంపౌండ్, జిల్లా జైలు, ఫత్తేఖాన్‌పేటలో ఒక భాగం - ఈ వార్డు. కెవిఆర్ కుటుంబంలో సగం ఈ వార్డు పరిధిలోనే కాపురాలున్నారు. అది సహజంగా విజయశేఖరరెడ్డికి బలంగా వుపయోగపడాలి; కానీ మాజీ ఎమ్మెల్యే కెవి. సుబ్బారెడ్డి గారు తెలుగుదేశం తీర్థం సేవించివున్నారు కాబట్టి ఇక్కడ తన స్వంత అభ్యర్థి - కె. రఘురామిరెడ్డికి ఇప్పించారు. దానితో, కెవిఆర్ బంధువులే రెండుగా చీలిపోయి వున్నారు. పోటీ ముగ్గురి మధ్య సమంగా వుంది; ఫలితం వెండితెరపై వేచి చూడండి! ఇక్కడ ఓటర్ల సంఖ్య - 6420.

**భానుశ్రీ**

18వార్డులో సిటింగ్ కౌన్సిలర్

కొరవ 8వ పేజీలో








నెల్లూరు మునిసిపల్ ఎన్నికలలో బి.జె.పి. బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు

నెల్లూరు మునిసిపాలిటీ ఛేర్మన్ అభ్యర్థిగా

శ్రీమతి **తాళ్ళపాక అనూరాధ** గారికి

నెల్లూరు మునిసిపాలిటీ 2వ వార్డు అభ్యర్థిగా

**శ్రీ నున్నా సురేంద్ర** గారికి

**సైకిల్** గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రవేసి

ఎన్నికల తేది 9.3.2000

అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన.

2వ వార్డు తెలుగుదేశం కార్యకర్తలు

Space Donated by P. Lakshmi Rao, S. Nageswara Rao, P. Sudhakar, P. Srinivasulu, K.V. Seshagiri Rao

# కావలి మున్సిపల్ ఎన్నికల వార్డుల్లో గడప దాటేదెవరు?

## వార్డువారీ రాజకీయ ముచ్చట్లు
(మొదటిపేజీ కొరవ)

వార్డు. గతంలో ఆయన గెల్చింది ఇక్కడ నుంచే. కాని ఈసారి ఆయన చెప్పిన వారికి యానాదిరెడ్డి గారు టిక్కెట్ ఇవ్వలేదు. తన అనుచరులు అనుమాలశెట్టి విజయలక్ష్మిని నిలబెట్టారు. వ్యాపారంలో కోట్లకు పడగలెత్తిన కందుకూరి వెంకట సత్యనారాయణ తన సతీమణి కందుకూరి పుష్పవతిని బిజెపి అభ్యర్థిగా నిలబెట్టారు. స్వంత వార్డులో తమ అభ్యర్థి బలహీనురాలు, ప్రత్యర్థి శక్తిమంతురాలు కావడం యానాదిశెట్టికి సంకటమే; అయితే రాజకీయచతురుడు కాబట్టి, బిజెపిలో ఒక రెబల్ అభ్యర్థినిని రెచ్చగొట్టి నామినేషన్ వేయించాడు. ఇప్పుడు పరిస్థితి బెటర్. గత ఎన్నికల్లో ఇక్కడ ఓటు విలువ రు300ల వరకు పల్కింది. ఈసారి అది ఐదువందలకు చేరినా ఆశ్చర్యం లేదు. అయితే డబ్బు తప్ప, వార్డులోని ప్రజలలో అభిమానంలేని బిజెపి అభ్యర్థినిని నిలువరించడం యానాదిశెట్టికి పెద్ద కష్టం కాకపోవచ్చు. వార్డులో ఎవరికి ఓటు వేసినా ఛైర్మన్ ఓట్లు మాత్రం అన్నీ ఆయనకే పడతాయి ఇక్కడ.

5వార్డులో రైస్ మిల్లులు ఎక్కువ. వాటిలో రామకోటారెడ్డికి దగ్గరి సంబంధం; గిరిజనులూ ఎక్కువ - వారితో తెలుగుదేశానికి అనుబంధం. అందువల్లే గతంలోనూ ఇక్కడ సైకిలెక్కిన వి.వెంచయ్య గెల్చారు. ఇప్పుడు బిసి రిజర్వుడు. దేశం తరఫున ఉప్పాల వెంకయ్య, కాంగ్రెస్‌కు ఎం. శ్రీనివాసులు నిలబడ్డారు. మొగ్గు దేశం వైపే వుంటుంది.

ఆరవ వార్డు కాంగ్రెస్‌కు బలమైన దుర్గం. గత ఎన్నికల్లో గెల్చిన తోట శ్రీహరి వార్డును చాలా బాగా అభివృద్ధి చేశాడు. వివేకానంద పార్కుకు కొత్త శోభ చేకూర్చారు. ఆ విశ్వాసం ఓటర్లలో కన్పిస్తున్నది. ఇప్పుడిక్కడ ఆయన భార్య తోట లావణ్య కాంగ్రెస్ అభ్యర్థి. ఆమెకు టికెట్ రాకుండా యానాదిరెడ్డి చక్రం అడ్డం వేసినా యానాదిశెట్టి తంటాలు పడి ఇప్పించాడు. దేశం అభ్యర్థిని పూనూరు శిరీష ప్రచారం ఉధృతంగా వుంది కాని - ఫలితం వుండదు. బ్రాహ్మణులు, మధ్య తరగతి కుటుంబీకులు వుండే ఈ వార్డులో పని చేసిన వారికే ఓట్లు పడడం సహజం.

టౌన్ నడి మధ్యలో వున్న 7వార్డు కూడా కాంగ్రెస్‌కు బలమైన స్థావరమే. ముస్లింలు అధికంగా నివశించే ప్రాంతం ఇది. గత రెండు ఎన్నికలలోనూ తానెవరిని నిలబెడితే వారినే గెల్పించినందుకు కృతజ్ఞతగా గ్రంధియానాదిశెట్టి వార్డు మొత్తం సిమెంట్ రోడ్లు వేయించాడు. ఆ కృతజ్ఞత ఓటర్లలో వుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా ఇనాయత్ హుసేన్, దేశం తరఫున షేక్ షాహుల్ హమీద్ పోటీ చేస్తున్నారు. జనాభిప్రాయం కాంగ్రెస్‌కే అనుకూలంగా వుంది.

8వార్డులోనూ ముస్లింలు ఎక్కువ; హరిజనులూ వున్నారు. గత ఎన్నికల వరకు ఇది తెలుగుదేశానికి పట్టుగల్గిన వార్డు, కాని ఇప్పుడు పరిస్థితి మారింది. యానాదిశెట్టి ఒక పథకం ప్రకారం వార్డులోని దేశం నేతలందరినీ తన వైపుకు త్రిప్పుకున్నాడు. పచ్చ జెండా పట్టే వారే లేకుండా చేశాడు. కాంగ్రెస్ అభ్యర్థి పఠాన్ నవాబ్‌ఖాన్‌కు మంచివాడు, సౌమ్యుడు అనే పేరుంది, తెలుగుదేశం అభ్యర్థి సబ్బర్‌హుసేన్ కిర్మాణికి జనంలో సదభిప్రాయం లేదు. ఏ రూపంలో చూసినా ఇక్కడ గెలుపు కాంగ్రెస్‌దే!

9వార్డులోనూ అదే పరిస్థితి. సహజంగా గ్రంధికి పట్టున్న ప్రాంతం. గత ఎన్నికల్లో గెల్చిన శెట్టిపల్లి తిరుపాలు ఆ పేరు నిలిపాడు. ఇప్పుడు అభ్యర్థినిగా నిల్చిన మొలతాటి హేమలత భర్త రవిచంద్ర సంఘ సేవకుడు. ఆదర్శాలు కల్గి, వాటిని ఆచరించే వ్యక్తి. డబ్బు లేదు కాని, జనంలో అండ వుంది; దేశం అభ్యర్థిని ఆత్మకూరు కోటేశ్వరికి ఈ అనుకూలతలేవీ లేవు. ఎన్నిక ఏకపక్షం ఇక్కడ.

10వార్డులో ఇందుకు పూర్తి విరుద్ధం. అరుంధతీయులు అధికంగా నివశించే ఈ వార్డు బిసిలకు రిజర్వు అయ్యింది. స్థానికంగా అభ్యర్థులు దొరకక రెండు పార్టీలూ బయట నుంచి తెచ్చి నిల్పాయి. స్థానికులలో చంద్రబాబు పట్ల మోజు అధికంగా కన్పిస్తోంది. దేశం అభ్యర్థి డబ్బు వెదజల్లుతున్నాడు. కాంగ్రెస్ నేతలెవరూ ఇప్పటి వరకు ఈ వార్డును పట్టించుకోలేదు. దేశం రామకోటారెడ్డి మాత్రం ఇక్కడ అధిక సమయం వెచ్చిస్తున్నారు. ఆయన కుమారుడు రెండుసార్లు ప్రచారం జరిపాడు. ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌ను సమర్థిస్తున్నా ఓటర్లలో ప్రభావం కన్పడడం లేదు.

11వార్డులోనూ కాంగ్రెస్ పార్టీ ప్రతికూలత నెదుర్కొంటున్నది. గత కౌన్సిలర్ చంద్రమోహన్‌రెడ్డి అవినీతి పరత్వంతో ప్రజలకు దూరమై పోవడం అందుకు ప్రధాన కారణం. ఆయనపై కోపం ఇప్పటి అభ్యర్థిని చీపినాపి రాఘవమ్మపై చూపుతున్నారు. ప్రత్యర్థి - బిజెపి నేత సన్నికంటి శీనయ్యకు వదిన - సన్నికంటి విజయలక్ష్మి. స్థానికంగా వచ్చిన స్మశానం తగాదాలో తమకు శీనయ్య సహకరించాడని శాంతినగర్ వాసులంతా ఏకగ్రీవంగా బిజెపినే సమర్థిస్తున్నారు. బిజెపికి మంచి విజయావకాశాలు వుండే వార్డు ఇది. ఛైర్మన్ విషయంలో గ్రంధి యానాదిశెట్టి కొంత వరకు అదనంగా సంపాదించుకునే వీలుంది. ఆయన వ్యక్తిగత స్నేహాలు అందుకు కారణం.

12వార్డులో క్రైస్తవుల సంఖ్య అధికం. సహజంగా కాంగ్రెస్‌కు అది బలం. రిటైర్డ్ ఎంఆర్‌ఓ బాలకృష్ణారెడ్డి, కలికి పట్ల భక్తితో ఈ వార్డులో కాంగ్రెస్‌ను పెంచి పోషిస్తుంటాడు. ఈ ఎన్నికలోనూ కాంగ్రెస్ అభ్యర్థిని కమ్మరగుంట సంతోషమ్మ సునాయాసంగా గెలవాలి. కాని ఇద్దరు కాంగ్రెస్ నేతలు రెబల్ నామినేషన్లు వేయించి వున్నారు. వారు చీల్చే ఓట్లతో తనకు విజయం దక్కుతుందని దేశం అభ్యర్థిని పాలడుగు అనూరాధ ఆశ. కాని క్రైస్తవులలో వున్న ఐక్యత ఆమె ఆశను నీరు గార్చింప వచ్చు. కాంగ్రెస్‌కే గెలుపు ఛాన్స్.

13వార్డు గత రెండు ఎన్నికలలో కాంగ్రెస్ కౌన్సిలర్ ఖాజా రహంతుల్లాను గెల్పించింది. కాని నీటి సమస్య తీర్చడంలో ఆయన విఫలమైనారని ఓటర్లు మండి పడుతున్నారు. ఇప్పుడాయన కోడలు - షేక్ హసీనా బేగం - అభ్యర్థి కావడంతో ఆ కోపం ఆమెపై చూపుతున్నారు జనం. దేశం అభ్యర్థిని సయ్యద్ ఉన్నీసా బేగం విద్యావంతురాలు. ఆమె భర్త కూడా ఉపాధ్యాయుడు. చదువుకున్న మహిళగా ఆమె పట్ల మొగ్గు చూపుతున్నారు ఓటర్లు. దాన్ని అవకాశంగా తీసుకొని కేతిరెడ్డి రామకోటారెడ్డి ఇక్కడ విస్తృత ప్రచారం చేస్తున్నారు.

14వార్డు కాంగ్రెస్‌కు కంచుకోట. చాలా ఎన్నికల నుంచి కలికి శ్రీనివాసులు రెడ్డి ఇక్కడ నుంచి గెలుస్తున్నాడు. ఇప్పుడు ఎస్సిలకు రిజర్వు చేయడంతో డేవిడ్‌ను రంగంలోకి దించారు. ఆయన యానాదిరెడ్డి ప్రియ శిష్యుడు. శ్రీనివాసులురెడ్డి మనస్ఫూర్తిగా పనిచేస్తుండడం అతడి అదృష్టం. దేశం తరఫున నిల్చిన జగన్నాటి విజయకుమార్ (చిట్టి) స్థానికంగా పలుకుబడి కల్గినవాడు. క్రైస్తవుడు. క్రైస్తవ ఓట్లు చెప్పుకోదగిన సంఖ్యలో వున్నాయి ఇక్కడ. అయినా గెలుపు కాంగ్రెస్ పరం కావడానికే అవకాశం ఎక్కువ. ఇన్ని సార్లు కాంగ్రెస్‌ను గెల్పించినా వార్డులో రోడ్లు లేవు, వీధి లైట్లు కూడా లేవు. ప్రచారంలో ఆ విమర్శను ఎదుర్కొంటున్నారు నేతలు.

15 వార్డు నుంచి సైతం గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెల్చారు. దేశం తరఫున వారిని ఢీకొన గల్గిన వ్యక్తులే లేరు. అందువల్లే కాబోలు దీన్ని బిజెపికి ఇచ్చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సున్నా

కొరవ 7వ పేజీలో




Space Donated by Dist. T.D.P., Nellore

Registered : RN 1156/57

No. L / H / NL-18








పట్టుదల, కార్యదీక్షతో,
నిజాయితీగా స్వయం
నిర్ణయాలతో ఉన్నత
వైద్య విద్యను అభ్యసించి
ప్రజా సహకారంతో
వైద్య వృత్తిలో ఉన్నత స్థాయికి
చేరుకుని ప్రజా సమస్యల
పరిష్కారానికై
మీ ముందుకు వస్తున్న



నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్
ఛేర్మన్‌గా పోటీ చేస్తున్న
కాంగ్రెస్ అభ్యర్థిని

# డాక్టర్ యశోధర, M.D.,

గారికి
మరియు అన్ని వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులకు

**హస్తం గుర్తుపై ఓటు వేసి**
**గెలిపించ ప్రార్థన.**

ఇదే మన
ఎన్నికల గుర్తు
**పోలింగ్ తేది**
**9.3.2000**

**ఆనం వివేకానందరెడ్డి,** ఎమ్మెల్యే

Space Donated by Anam Vivekananda Reddy, MLA., Nellore

---

జై తెలుగుదేశం

జైజై తెలుగుదేశం

# గూడూరు పట్టణ
# ఓటరు మహాశయులకు విన్నపము




పేద ప్రజల సంక్షేమం కోసం, మహిళా చైతన్యం కోసం
అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అహర్నిశలు కృషిచేస్తున్న
ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి**
ఆశీస్సులతో తెలుగుదేశం మరియు బి.జె.పి. పార్టీలు బలపరచిన
**గూడూరు మునిసిపల్ ఛేర్‌పర్సన్ అభ్యర్థినిగా**

# శ్రీమతి శీలం శశికళ B.Com., గారికి

**మీ పవిత్రమైన ఓటు ముద్రను**

# సైకిల్

**గుర్తుపై వేసి**

**అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన.**



Space Donated by [illegible] Durga Prasad, MLA., Gudur

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Ph: 091-861-327354. Offset Printing at Zamin Ryot Press, Nellore